epaper.manachourasta.com

# మన చౌరాస్తా

The Complete News way

మన చౌరాస్తా
Telugu News
Channel

సంపుటి : 01 | సంచిక : 155 | బుధవారం | 13.11.2024





# డిసెంబర్‌లో.. రైతు భరోసా

నెలాఖరుకు నిధుల విడుదల

ప్రతి రైతు ఖాతాలో రూ.15 వేలు జమ చేస్తాం

వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**హైదరాబాద్, మన చౌరాస్తా :** రైతులు ఎప్పట్నుంచో ఎదురు చూస్తున్న రైతు భరోసా పంట పెట్టుబడి సాయంపైనా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కీలక అప్డేట్ ఇచ్చారు. తమ ప్రభుత్వం రైతు భరోసా పథకాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకుందని మంత్రి తుమ్మల అన్నారు. ఎటువంటి అవకతవకలకు తావు లేకుండా పక్కాగా రైతుల ఖాతాల్లో పంట పెట్టుబడి సాయం అందిస్తామని చెప్పారు. ఇప్పటికే ఈ పథకం అమల కోసం మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఉపసంఘం నివేదిక రాగానే.. వీలైనంత త్వరలో రైతుల ఖాతాల్లో పెట్టుబడి సాయం డబ్బులు జమ చేస్తామన్నారు. తాము అధికారంలోకి వచ్చిన 11 నెలల కాలంలోనే ఎన్నికల హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని చెప్పారు.

## ఎకరాకు రూ.15వేలు చెల్లింపు

పంట పెట్టుబడి సాయం కింద ఎకరానికి రూ.15 వేల నగదును త్వరలోనే వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తామన్నారు. నవంబర్ 14 నుంచి డిసెంబర్ 9 వరకు తెలంగాణలో ప్రజా విజయోత్సవ కార్యక్రమాలు చేపడుతున్నట్లు మంత్రి తుమ్మల వెల్లడించారు. తమ పాలనకు ఏడాది పూర్తి అవుతున్న సందర్భంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలోనే రైతులకు రైతు భరోసా పంట పెట్టుబడి సాయం అందించనున్నట్లు చెప్పారు. మంత్రి ప్రకటనతో అన్నదాతల్లో ఆనందం వెల్లువిరుస్తోంది. కాగా, గత ప్రభుత్వం రైతు బంధు పేరుతో పంట పెట్టుబడి సాయం అందించింది. ఎకరాకు రూ. 10 వేల చొప్పున రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేశారు. ఖరీఫ్, రబీ సీజన్ల వారీగా రెండు విడతల్లో రూ.5 వేల చొప్పున మొత్తం ఎకరాకు రూ.10 వేలు రైతుల ఖాతాల్లో జమ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇదే పథకాన్ని రైతు భరోసా పేరుతో తీసుకొచ్చింది. ఎకరానికి రూ. 15 వేలు రెండు విడతల్లో జమ చేయనున్నారు.

## పార్టీకి కార్యకర్తలే అండ : ఎమ్మెల్యే యశస్విని రెడ్డి 3



## సర్వే ఫార్మ్ లను జాగ్రత్తగా భద్రపరచాలి 2

- అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్



## ప్రజాసంకల్ప దీక్షను సక్సెస్ చేయండి 3

- జేఏసీ చైర్మన్ రామగళ్ల పరమేశ్వర్



## సంచార జాతులకు రిజర్వేషన్ కల్పించాలి 3

- పూసల సంఘం నేతల వినతి

General News



# సర్వే ఫార్మ్ లను జాగ్రత్తగా భద్రపరచాలి

- **అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్**
- **ఇంటింటి కుటుంబ సర్వేపై పర్యవేక్షణ**

**బచ్చన్నపేట, మన చౌరాస్తా :** సమగ్ర కుటుంబ సర్వే ఫార్మ్ లను జాగ్రత్తగా భద్రపరచాలని అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ అధికారులకు సూచించారు. మంగళవారం జిల్లాలోని బచ్చన్నపేట మండలంలోని పోచన్నపేట పంచాయతీ పరిధిలో నిర్వహిస్తున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణ తీరును జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఎన్యూమరేటర్లు సర్వే చేసే విధానాన్ని, అడిగే ప్రశ్నల తీరును, సర్వే ఫార్మ్ లో కుటుంబాల వివరాల నమోదును క్షుణ్ణంగా పరిశీలించి, ప్రభుత్వ మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటిస్తూ ఎలాంటి తప్పులు లేకుండా కుటుంబాల వివరాలను నమోదు చేయాలన్నారు. అదే విధంగా సర్వే ప్రక్రియను వేగవంతం చేసి, నిర్ణీత గడువులోగా పూర్తిచేయాలని తెలిపారు. అలాగే అదే మండలంలోని ఎంపిడిఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూంను తనిఖీ చేసి, ఏరోజుకారోజు ఎన్యూమరేషన్ బ్లాకుల వారీగా సేకరించిన సమాచార సర్వే ఫార్మ్ లకు పటిష్ట భద్రత కల్పించాలని సూచించారు. ఏ ఒక్క ఫార్మ్ ను కూడా వదలకుండా జాగ్రత్తగా భద్రపరచాలని, ఆ బాధ్యత మండల స్టాటిస్టికల్ అధికారులు చూసుకోవాలని సూచించారు. అదనపు కలెక్టర్ వెంట తహసీల్దార్ ప్రకాష్ రావు, ఎంపిడిఓ మల్లికార్జున, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# యువతను చైతన్య పర్చాలి

**జనగామ, మన చౌరాస్తా :** మనిషికి హాని కలిగించే డ్రగ్స్ లాంటి మత్తు పదార్థాల జోలికి పోకుండా యువకులలో అవగాహన కల్పిస్తున్న తెలంగాణ సాంస్కృతిక సారథి కార్యక్రమాలు స్ఫూర్తిదాయకం అని లయన్స్ ఇంటర్నేషనల్ పూర్వ జిల్లా గవర్నర్ లయన్ కన్న పరశురాములు అన్నారు. డ్రగ్స్ మహమ్మారీ, సైబర్ నేరాలపై సాంస్కృతిక సారథి కళాకారుల అవగాహన ప్రదర్శనలలో బాగంగా జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా ఆదేశాల మేరకు, జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి పల్లవి మార్గదర్శనంలో మంగళవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కాలేజ్ లో నిర్వహించిన కార్యక్రమంలో కన్న ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. కలాశాల ప్రిన్సిపాల్ పావని అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కన్న మాట్లాడుతూ ఇంటర్ చదివే వయసు మన భవిష్యత్ జీవితానికి పునాది స్థానమన్నారు. ఈ వయసులో మంచి మార్గాన్ని ఎంచుకున్న వారు ఉత్తమ పౌరులుగా రాణిస్తారని అన్నారు. తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు అవగాహన కల్పిస్తూ పల్లెల్లో పట్టణాల్లో విస్తరిస్తున్న గంజాయి, తంబాకు, గుట్కా, డ్రగ్స్ మహమ్మారీని అరికట్టాలని, యువత చెడు అలవాట్లకు బానిస కావోద్దని, సైబర్ క్రైమ్స్‌పై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో పాల్గొన్న కళాకారుల సంఘ నాయకులు గట్టగల్ల సంజీవ, జనగామ



శంకర్ మాట్లాడుతూ డ్రగ్స్, గంజాయి మహమ్మారి బారిన పడి, యువకులు మోసపోవద్దని కోరారు. విద్యార్థిని విద్యార్థులను ఆహ్లాద పరచిన కళాకారులను లెక్చరర్లు రవి ప్రసాద్, వరూధిని అభినందించారు. కలాకారుల సంఘం జిల్లా అధ్యక్షుడు గట్టగల్ల సంజీవ, పిన్నింటి రత్నం, బానోత్ గణేష్ జనగామ శంకర్, పన్నీరు శ్రీనివాస్, కారుపోతుల సోమయ్య, కేమిడి కనకరాజు, బీజ్జూరి చంద్రశేఖర్, అనపర్తి స్వప్న, రంజాన్ బీ, సల్ల మమత తదితరులు పాల్గొన్నారు.





# సంచార జాతుల కులాలకు రిజర్వేషన్ కల్పించాలి

**హైదరాబాద్, మన చౌరాస్తా :** బీసీల్లో ఉన్న సంచార జాతుల కులాలకు రిజర్వేషన్లు కల్పించాలని పూసల సంఘం నాయకులు కోరారు. ఈ మేరకు మంగళవారం హైదరాబాద్‌లోని స్థానిక సంస్థలలో వెనుకబడిన వర్గాలకి రిజర్వేషన్ సౌకర్యాలు పెంచుటకు ఏర్పాటు చేసిన డెడికేటెడ్ కమిషన్‌కు పూసల కుల హక్కుల పోరాట సమితి, పూసల చైతన్య వేదిక సంస్థలు సంయుక్తంగా వినతి పత్రాలు అందజేయడమైనది. బీసీలలో ఇప్పటివరకు రాజ్యాంగ పలాలు దక్కని కులాలు ఏవైనా ఉన్నాయంటే అవి సంచార జాతి కులాలు బీసీ(ఏ) కులాలని వాటికి తగు న్యాయం చేయాలని డెడికేటెడ్ కమిషన్‌కు విజ్ఞప్తి చేశారు. జనాభా ప్రకారంగా అతి తక్కువ జాతి కులాలు సంచాజా కులాలని వారు రాజకీయంగా ఎదగడానికి అవకాశాలు తక్కువగా ఉన్నందున అన్ని నామినేటెడ్ పోస్టులో సంచార జాతి కులాల వారికే తప్పనిసరిగా అవకాశం కల్పించేందుకు ప్రభుత్వానికి సిఫార్సు చేయాలని కోరారు. ప్రస్తుతం జరుగుతున్న సర్వేలో సంచార జాతి కాలం తీసేసారని ప్రభుత్వం గుర్తించిన ప్రకారంగా సంచార జాతి కులాలకి తగిన న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో హక్కుల పోరాట సమితి రాష్ట్ర కన్వీనర్ పన్నీర్ సత్యం, పూసల చైతన్య వేదిక అధ్యక్షుడు పన్నీరు నాగేశ్వరరావు, బీసీ ఉద్యమ నాయకుడు పొదిల రాజు హాజరు కాగా, ప్రత్యేక ఆహ్వానితులుగా పూసల ఆత్మగౌరవ భవన ట్రస్టు చైర్మన్ గుంటుపల్లి వెంకట్ పాల్గొన్నారు.



# సెల్ ఫోన్ల అందజేత

**జనగామ, మన చౌరాస్తా :** కొన్ని రోజుల కింద సెల్ ఫోన్లు పోగొట్టుకున్న బాధితులకు జనగామ సీఐ దామోదర్‌రెడ్డి వారి సెల్ ఫోన్లు మంగళవారం అందజేశారు. సీఈఐఆర్ పోర్టల్ ద్వారా ఈ ఫోన్లు రికవరీ చేసిన ఆయన తెలిపారు. సెల్ ఫోన్లు పోయినట్లయితే వెంటనే సీఈఐఆర్ పోర్టల్‌లో ఫిర్యాదు చేయాలని సూచించారు.





Local News



# ప్రజాసంకల్ప దీక్షను సక్సెస్ చేయండి

**– జేఏసీ చైర్మన్ డాక్టర్ రామగల్ల పరమేశ్వర్**

చేర్యాల, మన చౌరాస్తా : చేర్యాల రెవిన్యూ డివిజన్ సాధన కోసం ఈనెల 30వ తేదీన జరిగే ప్రజా సంకల్ప దీక్షకు ఇంటికొకరు తరలి వచ్చి విజయవంతం చేయాలని జేఏసీ చైర్మన్ రామగల్ల పరమేశ్వర్ పిలుపునిచ్చారు. మంగళవారం నిర్వహించిన జేఏసీ సమావేశంలో జేఏసీ సభ్యులకు దీక్ష విజయ వంతానికి పలు సూచనలు చేస్తూ సభ్యుల నుండి అభిప్రాయాలు తీసుకున్నారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెవిన్యూ డివిజన్ ఆకాంక్ష నెరవేర్చడం కోసం డివిజన్ స్థాయిలో ఏర్పాటు చేసిన కమిటీలు, మండల స్థాయి కమిటీలు,ప్రజా సంఘాలు,కుల సంఘాలు, రిటైర్డ్ ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు తక్షణమే బాధ్యతలు చేపట్టి దీక్ష విజయవంతానికి ప్రజల్లోకి తీసుకెళ్లి విస్తృత ప్రచారం నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు పుర్మ ఆగం రెడ్డి, కామెడీ జీవన్ రెడ్డి, అంకుగారి శశిధర్ రెడ్డి, అందే అశోక్, అందే బీరయ్య, ఒగ్గు రాజు, మల్లి గారి యాదయ్య, భూమిగారి మనోహర్, ఆడెపు నరేందర్,మ్యాక మల్లేశం, బుట్టి సత్యనారాయణ, బుట్టి బిక్షపతి, ఆది శ్రీనివాస్,మంజే మల్లేశం, అవుశర్ల యాదయ్య, చెరుకు రమణారెడ్డి, పందిళ్ళ నరసయ్య, కరెడ్ల రఘుపతి రెడ్డి, పిల్లి చంద్రం, దాసరి శ్రీకాంత్, రామగుల్ల నరేష్, గోపు ఆరోగ్య రెడ్డి, చంద శ్రీకాంత్, బండి శ్రీనివాస్, పోతుగంటి ప్రసాద్, వెలగల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# సీపీఎం మండల మహాసభను జయప్రదం చేయండి

**చేర్యాల, మన చౌరాస్తా :** చేర్యాల మండల కేంద్రంలో ఈడెన్ గార్డెన్‌లో నవంబర్ 16 శనివారం రోజున జరిగే సీపీఎం మండల మహాసభను జయప్రదం చేయాలని చేర్యాల మండల పార్టీ శ్రేణులు, శ్రేయోభిలాషులందరికీ మండల కార్యదర్శి కొంగరి వెంకట్ మావో పిలుపునిచ్చారు. మండలంలోని చుంచనకోటలో మంగళవారం రోజున మహాసభ కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా వెంకట్ మావో మాట్లాడుతూ మండలం లో సీపీఎం పార్టీ నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాడుతున్నది అని నేడు రైతులు, వ్యవసాయ కూలీలు, యువకులు, మహిళలు, వివిధ రకాల వృత్తిదారులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని గత పది సంవత్సరాలుగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, ఇంటి స్థలాలు, రేషన్ కార్డులు, పెన్షన్లు వివిధ రకాల సమస్యలను ఎదుర్కొన్నారని కొత్తగా ఏర్పడిన ప్రభుత్వం ఈ సమస్యను పరిష్కరించకుండా కాలయాపన చేస్తుందని, మన ప్రాంత అస్తిత్వాన్ని కోల్పోయే విధంగా పాలకులు వ్య వరిస్తున్నారని, రెవిన్యూ డివిజన్ కోసం ఏళ్ల తరబడి పోరాటాలు నిర్వహించవలసి వస్తుందని, ఉన్న నియోజకవర్గాన్ని కోల్పోవడం జరిగిందని, తిరిగి నియోజకవర్గాన్ని సాధించడం కోసం, చేర్యాల ప్రాంతం లో కోర్ట్ ను ఏర్పాటు చేయడం కోసం, పెద్ద చెరువు మత్తడి స్థలాన్ని కాపాడుకోవడం కోసం ఇలాంటి అనేక పోరాటాలు గడిచినకాలం లో సిపిఎం నిర్వహించిందని



రాబోయే రోజుల్లో చేర్యాల మండలంలో ప్రజలను ఏకం చేసి పోరాడి సాధించుకునే సమస్యలు చాలా ఉన్నాయని ఈ సమస్యలు సాధించడానికి ఈ మహాసభలు దోహద డతాయని అందుకే మహాసభలను విజయవంతం చేయాలని అన్ని వర్గాల ప్రజలు సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యుడు గొర్రె శ్రీనివాస్, శాఖ కార్యదర్శిపండుగ యాదగిరి, బింగి బాలమల్లు, ఆది రామయ్య, వడ్లకొండ సత్తయ్య, కృష్ణయ్య, బూడిద వెంకటయ్య, చంటి ప్రభాకర్, గుడ్ల శ్రీనివాస్, పోలోజ్ వెంకట నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

# పార్టీకి కార్యకర్తలే అండ : ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి

**తొర్రూరు , మన చౌరాస్తా :** కార్యకర్తలే పార్టీకి పట్టుకొమ్మలు... అబద్ధపు ప్రచారాలు చేస్తూ పార్టీపై ప్రభుత్వంపై విమర్శలు గుప్పిస్తున్న ప్రతిపక్ష పార్టీలకు దిమ్మతిరిగే సమాధానం ఇవ్వాలి, అందుకు మీ గ్రామంలో ఉన్న సోషల్ మీడియా కోఆర్డినెటర్లను ప్రోత్సహించండి, పార్టీ బలోపేతానికి కృషి చేయండి అని ఎంఎల్ఏ యశస్విని రెడ్డి అన్నారు. తొర్రూరు మండలం ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి విచ్చేసిన ఈ సందర్భంగా ఎంఎల్ఏ యశస్విని రెడ్డి మాట్లాడుతూ.. గత ఎన్నికల్లో మహిళల పాత్ర చాలా కీలకం, ఈసారి లోకల్ బాడీ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులు గెలుపొందాలంటే మహిళలు కీలక పాత్ర పోషించాలి అన్నారు గ్రామస్థాయిలో ఉన్న మహిళా నాయకులను ప్రోత్సహించండి, పార్టీ బలోపేతానికి కృషి చేయండి అన్నారు. కొత్త పాత తేడా లేకుండా అందరూ కలిసికట్టుగా పార్టీ కోసం పనిచేయాలని సూచించారు. ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ ఎన్నికల సమయంలో కుల గణనపై ఖచ్చితమైన హామీ ఇచ్చారని చెప్పారు. ఈ విషయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు ప్రతిపక్ష పార్టీల కుట్రను ఎప్పటికప్పుడు తిప్పి కొట్టాలన్నారు. నవంబర్ 5వ తేదీన హైదరాబాద్ గాంధీయన్ నాలెడ్జ్ సెంటర్లో జరిగిన కార్యక్రమంలో మన రాహుల్ గాంధీ చెప్పిన అంశాలను ప్రజల్లోకి లోతుగా తీసుకెళ్లాలన్నారు. అదేవిధంగా నవంబర్ 20వ తారీకు దాకా జరిగే ఈ సర్వే కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా కోరారు.



# అఖండ జ్యోతికి ఆహ్వానం

**జనగామ, మన చౌరాస్తా :** జిల్లాలోని పాలకుర్తి నియోజకవర్గ పరిధిలోని శ్రీసోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో ఈ నెల 15న (తత్కాల) కార్తీక పౌర్ణమి సందర్భంగా సాయంత్రం 5 గంటలకు అఖండ జ్యోతి దర్శనం, గిరి ప్రదక్షిణ, లక్ష దీపోత్సవం నిర్వహిస్తున్నందున ఆలయ అర్చకులు డీవీఆర్ శర్మ, సూపరింటెండెంట్ వెంకటయ్య జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి, ఆహ్వాన పత్రికను అందించారు. ఈ క్రమంలో అఖండ జ్యోతి ప్రజ్వలనకు రావాలని ఆయనను కోరారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్ తదితరులు, ఉన్నారు.



# నర్సిరెడ్డిని సన్మానించిన కొత్తపల్లి సమ్మయ్య

**జనగామ, మన చౌరాస్తా :** టీటీడీ ధర్మకర్తగా నియమితులైన నన్నూరి నర్సిరెడ్డిని టీడీపీ జనగామ పట్టణ అధ్యక్షుడు కొత్తపల్లి సమ్మయ్య మర్యాద పూర్వకంగా కలిశారు. మంగళవారం హైదరాబాద్‌లో ఆయనను కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. నర్సిరెడ్డి మునుముందు ఎన్నో పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు.



# రెవిన్యూ ఉద్యోగుల నిరసన

**చేర్యాల, మన చౌరాస్తా :** వికారాబాద్ జిల్లా దుద్యాల మండలంలోని లగచర్ల గ్రామంలో ఫార్మాసిటీ భూ సేకరణ కోసం వెళ్లిన కలెక్టర్ ప్రతీక్ జైన్ పైన జరిగిన దాడిని ఖండిస్తూ తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయిస్ సర్వీస్ అసోసియేషన్ పిలుపుమేరకు మంగళవారం చేర్యాల తహసీల్దార్ కార్యాలయం సిబ్బంది నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా తహసీల్దార్ సమీర్ అహ్మద్ ఖాన్ మాట్లాడుతూ ఉద్యోగుల పైన దాడులు పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని, నిందితులను కఠినంగా శిక్షించాలని అన్నారు. కార్యక్రమంలో ఆర్ఐ రాజేందర్ రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ ఐలయ్య, జూనియర్ అసిస్టెంట్ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.




## సంక్రాంతి రేసులో

# గేమ్ ఛేంజర్

మన చౌరాస్తా, సినిమా : కొన్నిసార్లు రావడం లేట్ అవ్వొచ్చేమో కానీ రావడం మాత్రం పక్కా..! ఇప్పుడు ఈ డైలాగ్ ఎందుకు అనుకుంటున్నారు కదా..? చెప్తాం చెప్తాం.. గేమ్ ఛేంజర్ విషయంలో నిన్నమొన్నటి వరకు కొన్ని కంప్లైంట్స్ ఉండేవి. ఇకపై అవి ఉండవు.. పైగా సంక్రాంతి సినిమాల రేసులో అందరికంటే ముందున్నారు చరణ్. అదెలాగో మీరే చూసేయండి.. కొన్నిసార్లు ఒక్క టీజర్‌తోనే సినిమాపై అంచనాలు, ఆసక్తి పెరిగిపోతుంటాయి.. ట్రేడ్‌లో చర్చ మొదలవుతుంది. గేమ్ ఛేంజర్ విషయంలోనూ ఇదే జరుగుతుంది. టీజర్‌తో అందరిలోనూ ఆసక్తి పెరిగింది. దానికితోడు చాలా ఏళ్ళ తర్వాత శంకర్ నుంచి వస్తున్న పొలిటికల్ సినిమా ఇది. చరణ్ ఇందులో మూడు భిన్నమైన పాత్రల్లో కనిపిస్తున్నారు. సంక్రాంతికి గేమ్ ఛేంజర్ ఎంట్రీకి ముందు.. విశ్వంభర అగ్ర తాంబూలం తీసుకుంది. చరణ్ రాకతో ఆ ఛైర్ గేమ్ ఛేంజర్ వైపు వెళ్లింది. బిజినెస్ పరంగా పండక్కి ఇదే హైయ్యస్ట్. ఆ తర్వాత బాబీ, బాలయ్య సినిమా ఉంది. ఈ సినిమా ప్రమోషన్స్ త్వరలోనే మొదలు కానున్నాయి. ప్రస్తుతానికైతే సంక్రాంతి సినిమాల్లో గేమ్ ఛేంజర్ దూకుడు ఎక్కువగా కనిపిస్తుంది. వెంకటేష్, అనిల్ రావిపూడి సినిమా ప్రమోషన్స్ కూడా డిసెంబర్ నుంచి షురూ కానున్నాయి. సంక్రాంతికి వస్తున్నాం అనే టైటిల్‌తోనే రంగంలోకి దిగుతున్నారు అనిల్ అండ్ వెంకీ. సందీప్ కిషన్ మజాకా ఊసు ఇప్పటికైతే లేదు. ఎటు చూసుకున్నా.. సంక్రాంతి ప్రమోషన్స్‌లో ఓ మెట్టు పైనే ఉన్నారు గేమ్ ఛేంజర్. ఇదిలాగే కంటిన్యూ చేయాలని చూస్తున్నారు మేకర్స్.